క్లుప్తంగా

ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ చేయండి


వలంటీర్లకు సూచనలిస్తున్న ఎంపీడీవో ఆంజనేయులు

బాడంగి: ఆరోగ్యశ్రీ కొత్తకార్డుల పంపిణీని వేగవంతం చేయండి అని ఎంపీడీవో ఆంజనేయులు సూచించారు. మండలంలోని భీమవరం గ్రామ సచివాలయంలో శనివారం వలంటీర్లతో సమావేశమైన ఆయన ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీపై ఆరాతీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలోని 18 గ్రామ సచివాలయాల పరిధిలోని లబ్ధిదారులకు 12,757 కొత్తకార్డులు మంజూరు కాగా, ఇప్పటివరకు 7,271 కార్డులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. మిగిలిన కార్డులను త్వరితగతిన పంచిపెట్టాలని వలంటీర్లకు తెలిపారు.

ఎమ్మెల్సీ ప్రత్యేక పూజలు


కుటుంబ సభ్యులతో కలిసి పేరంటాలమ్మకు పూజలు చేస్తున్న ఎమ్మెల్సీ విక్రాంత్

రేగిడి: మండలంలోని రేగిడి గ్రామంలో మామిడి కుటుంబీకుల ఇలవేల్పు బుల్లెమ్మ పేరంటాలు ఉత్సవాల్లో ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ శనివారం తన కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొని, ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారికి మొక్కులు చెల్లించి, రాష్ట్ర ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించేలా చూడాలని వేడుకున్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు పాలవలస ఇందుమతి, మామిడి జగన్నాథంనాయుడు, మామిడి వేణుగోపాల నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ వార్డులో అభివృద్ధి పనులు


సమస్యలు అడిగి తెలుసుకుంటున్న మున్సిపల్ చైర్మన్, కమిషనర్లు మురళీకృష్ణారావు, రామలక్ష్మి

బొబ్బిలి: మున్సిపాలిటీ పరిధిలోని ప్రతీ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమ నిధుల ద్వారా అభివృద్ధి పనులు చేపట్టినట్లు మున్సిపల్ చైర్మన్ ఎస్వీ మురళీకృష్ణారావు తెలిపారు. స్థానిక పట్టణంలోని 11వ వార్డులో మున్సిపల్ కమిషనర్ ఎల్.రామలక్ష్మితో కలిసి శనివారం పర్యటించిన ఆయన అక్కడి ప్రజాసమస్యలను అడిగి తెలుసుకున్నారు. తమ దృష్టికి వచ్చిన ప్రతీ సమస్యను పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో ఏఈ సురేష్, పర్యావరణ ఇంజినీరు సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఓటుహక్కు వినియోగంపై అవగాహన


ఈవీఎం ఆధారంగా ఓటువేయడాన్ని నేర్పిస్తున్న సిబ్బంది

బాడంగి: మండలంలోని కోటిపల్లి, వాడాడ, జీకేఆర్ పురం, పీవీపేట, రేజేరు, పినపెంకి, ఆనవరం గ్రామాల్లో ఈవీఎం(ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్) ద్వారా ఓటుహక్కు వినియోగంపై శనివారం అవగాహన కల్పించారు. మొబైల్ వాహనం ద్వారా గ్రామగ్రామానికి వెళ్లిన రెవెన్యూ సిబ్బంది ఈవీఎం ఆధారంగా ఓటు ఎలా వేయాలో ఓటర్లకు తెలిపారు. రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఈ అవగాహన కల్పిస్తున్నామన్నారు.

న్యాయ అవగాహన సదస్సు


మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి వాసుదేవన్

బొబ్బిలి: మండలంలోని పారాది గ్రామంలో న్యాయ అవగాహన సదస్సు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి టి.వాసుదేవన్ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ న్యాయవ్యవస్థను, చట్టాలను గౌరవించాలని తెలిపారు. కోర్టుల్లో నిర్వహించే లోక్ అదాలత్‌ల ద్వారా జరిగే న్యాయ పరిష్కారాలు తెలియజేయాలన్నారు. చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఎం.రోహిణీరావు, సర్పంచ్ నానేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రామయ్యతండ్రి సంబరాలు

సంతకవిటి: మండలంలోని బూరాడపేటలో రామయ్యతండ్రి సంబరాలు శనివారం ఘనంగా నిర్వహించారు. గ్రామస్తులతో పాటు పలు ప్రాంతాల్లోని బూరాడ కుటుంబీకులంతా డప్పువాయిద్యాలు, మేళతాళాల నడుమ దేవుని ఊరేగింపు చేపట్టారు. కార్యక్రమంలో భాగంగా చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

నాడు శిథిలం.. నేడు సుందరం!


నాడు-నేడు ద్వారా అత్యంత సుందరంగా తీర్చిదిద్దిన భీమవరం ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల



నాడు శిథిలావస్థ దశలో పాఠశాల భవనం


పాఠశాల సిబ్బంది, విద్యార్థుల కోసం వేర్వేరుగా నిర్మించిన మరుగుదొడ్లు


గజాల చట్రం, బలమైన తలుపులతో తరగతి గది


తరగతి గదిలో ఏర్పాటు చేసిన కొత్త బెంచీలు, బోర్డు


విద్యార్థుల తాగునీటి కోసం ఏర్పాటు చేసిన ఆర్‌వో ప్లాంట్


పాఠశాల ఆవరణలో విద్యార్థుల కోసం తయారు చేసిన ఆటస్థలం

ఈ చిత్రంలో కనిపిస్తోంది.. బాడంగి మండలం, భీమవరం గ్రామ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల. గతంలో టీడీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ఇది చాలా అధ్వానంగా ఉండేది. శిథిలావస్థకు చేరుకున్న భవనంలో విద్యార్థులు కూర్చొనేందుకు పెచ్చులూడిన గచ్చులు, సరైన తలుపులు లేని తరగతి గదులు మాత్రమే ఉండేవి. మౌలిక సదుపాయాలు మచ్చుకైనా కనిపించేవి కావు. పరిసరాల్లో ఏ మూల చూసినా పిచ్చిమొక్కలతో గోతులమయంగా ఉండేది. వైఎస్సార్ సీపీ అధికారంలోకి తర్వాత నాడు–నేడు పనుల ద్వారా సర్కారు బడులకు సరికొత్త సొబగులు అద్దింది. కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దింది. ఈ క్రమంలోనే ఇక్కడి పాఠశాలను రూ.40 లక్షల వ్యయంతో అత్యంత సుందరంగా తీర్చిదిద్దారు. విశాలమైన ప్రదేశంలో పాఠశాల భవనం, మరుగుదొడ్లు, వంటగది నిర్మించడంతో పాటు తాగునీటి కోసం ఆర్‌వో ప్లాంట్, పిల్లలు ఆడుకోవడానికి ప్లే గ్రౌండ్ ఏర్పాటు చేశారు. వీటితో పాటు అన్ని తరగతి గదుల్లో కొత్త బెంచీలు, బోర్డులు ఏర్పాటు చేసి, బడికి పోవాలన్న ఆసక్తిని విద్యార్థుల్లో కల్పించింది. ఈ నేపథ్యంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వ పనితీరుపై విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

– బాడంగి

సీఎం జగన్‌తోనే పేదోడి సొంతింటి కల సాకారం

- ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు


ఇళ్లపట్టాలు అందజేస్తున్న ఎమ్మెల్యే శంబంగి

బొబ్బిలి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే ప్రతీ పేదవాడి సొంతింటి కల సాకారమైందని ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో నవరత్నాలు–పేదలందరికీ ఇళ్లు పథకంలో భాగంగా ఇళ్లస్థలాలు పంపిణీ చేసిన లబ్ధిదారులందరికీ రిజిస్ట్రేషన్ చేసిన ఇళ్లపట్టాలను ఎమ్మెల్యే చేతులమీదుగా శనివారం అందజేశారు. అన్నివర్గాల ప్రజలు బాగుండాలనే తపనతో సీఎం జగనన్న పనిచేస్తున్నారని, అందరికీ మేలు జరిగేలా సంక్షేమ పథకాలు, కార్యక్రమాలు అమలు చేస్తున్నారన్నారు. అర్హతే ప్రామాణికంగా కుల, మత, రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రభుత్వం పథకాలు అందజేస్తోందన్నారు. ఇప్పటి వరకు జరిగిన ఏ ఒక్క పథకంలోనూ ఇంతవరకు అవినీతి జరిగిన దాఖలాలు లేవని, ఇదే ప్రభుత్వ పారదర్శక పాలనకు నిదర్శనమన్నారు. ప్రస్తుతం అందజేసిన రిజిస్ట్రేషన్ ఇళ్లపట్టాలతో బ్యాంకుల్లో రుణాలు తీసుకోవచ్చని, మరీ అత్యవసరమైతే ఇళ్లస్థలాలు అమ్ముకునే అవకాశం ఉంటుందన్నారు. ఇంతటి మంచి అవకాశం కల్పించిన జగనన్నకు మనమంతా అండగా నిలవాలన్నారు. రానున్న ఎన్నికల్లోనూ మళ్లీ వైఎస్సార్ సీపీని గెలిపించి, సంక్షేమ పాలనను కొనసాగించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని 175కు 175 అసెంబ్లీ స్థానాల్లోనూ పార్టీ విజయం సాధించడం ఖాయమన్నారు. కార్యక్రమంలో బొబ్బిలి పీఏసీఎస్ అధ్యక్షుడు బొమ్మి అప్పలనాయుడు, పార్టీ మండల అధ్యక్షుడు అప్పలనాయుడు, జెడ్పీటీసీ సభ్యురాలు శాంతికుమారి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీతోనే సంక్షేమం, అభివృద్ధి

- పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ తలే రాజేష్


హరిజన వీధి ప్రజలతో పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ తలే రాజేష్

రాజాం: వైఎస్సార్ సీపీ ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి, ప్రజాసంక్షేమం సాధ్యమని పార్టీ రాజాం నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ తలే రాజేష్ అన్నారు. స్థానిక మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డులో ఉన్న మెంతిపేట కాలనీ, ఎస్సీ వీధుల్లో శనివారం పర్యటించిన ఆయనకు ఆయా ప్రాంతాల ప్రజలు సాదరస్వాగతం పలికారు. అనంతరం ఆయన ఇంటింటికీ వెళ్లి, ఈ నాలుగున్నరేళ్లలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులు, అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. ఇప్పుడున్న పథకాలే కొనసాగాలంటే రానున్న ఎన్నికల్లోనూ వైఎస్సార్ సీపీకి మద్దతుగా నిలిచి, గెలిపించుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. అనంతరం ఆయా వీధుల్లోని ప్రభుత్వ పథకాల లబ్ధిదారులు, రిటైర్డ్ ఉద్యోగులు, పలు కమిటీ సభ్యులను కలిసి, ఇక్కడ ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న తనను గెలిపించి, సీఎం జగనన్నకు బహుమతిగా ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ రాజాం పట్టణ అధ్యక్షుడు పాలవలస శ్రీనివాసరావు, జేసీఎస్ కన్వీనర్ పాలవలస గోపి, యందవ అప్పన్న, కంఠ శ్రీను, సూర్యనారాయణ, పి.శ్రీను, సింబాల రాము, ఆసపు సూర్యం, యందవ చినబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం చేసిన మంచిని వివరించండి

- ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు


మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంబంగి

రామభద్రపురం: ప్రజలకు ప్రభుత్వం చేసిన ప్రతీ మంచి పనిని ఇంటింటికీ వెళ్లి, వివరించాలని ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు అన్నారు. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో పార్టీ బూత్ కన్వీనర్ల సమావేశం శనివారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతీచోట మేం సిద్ధం–మా బూత్ సిద్ధం కార్యక్రమం నిర్వహించి, పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులను ఎన్నికలకు సిద్ధం చేయాలని తెలిపారు. ప్రతీ బూత్ లెవల్ సభ్యుడితో పాటు నాయకులు కూడా ఇంటింటికీ వెళ్లి, ఆ బూత్‌లోని ఓటర్లను కలవాలని, వారికి వైఎస్సార్ సీపీ ప్రభుత్వ ద్వారా కలిగిన లబ్ధిని తెలిపి, వారు ఓటు పార్టీకే పడేలా చూడాలన్నారు. ఎన్నికల వేళ బొబ్బిలి రాజులు చెప్పే మాయమాటలు నమ్మవద్దని, సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేస్తున్న వైఎస్సార్ సీపీనే మళ్లీ గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ సీనియర్ నేత శంబంగి వేణుగోపాలనాయుడు, ఎంపీపీ చొక్కాపు లక్ష్మణరావు, బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ డబ్ల్యూఎస్ రాయులు, జేసీఎస్ మండల కన్వీనర్ సింహాచలం నాయుడు, పార్టీ మండల అధ్యక్షుడు అప్పికొండ లక్ష్మణనాయుడు తదితరులు పాల్గొన్నారు.

జోరుగా పింఛన్ల పంపిణీ


బాడంగి: భీమవరంలో వృద్ధురాలికి పింఛన్ అందజేస్తున్న వలంటర్ స్వప్న


రాజాం: ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న యశోదకు పింఛన్ అందిస్తున్న వెల్ఫేర్ అసిస్టెంట్ సంతోష్


వంగర: వంగరలో వృద్ధురాలి ఇంటికి వెళ్లి, పెన్షన్ నగదు అందిస్తున్న వలంటీర్ రామారావు


విశాఖ కేజీహెచ్‌కి వెళ్లి, పింఛన్ అందిస్తున్న వెల్ఫేర్ అసిస్టెంట్ కృష్ణారావు

వాడవాడలా సామాజిక పింఛన్ల పంపిణీ జోరుగా కొనసాగుతోంది. శనివారం వేకువజాము నుంచే వలంటీర్లు లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి, బయోమెట్రిక్, ఐరిష్ ఆధారంగా పెన్షన్ నగదు అందజేశారు. మరికొన్ని చోట్ల సచివాలయ ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, అధికారులు కూడా లబ్ధిదారులకు పింఛన్లు అందించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా వైఎస్సార్ సీపీ హయాంలో ప్రతినెలా ఒకటో తేదీనే పింఛన్ అందుతుండడంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. బాడంగి మండలంలో 92 శాతం మేర పింఛన్ల పంపిణీ జరిగినట్లు ఎంపీడీవో ఆంజనేయులు తెలిపారు.

– సాక్షి నెట్‌వర్క్.

ఆరోసారి ఆశీల వేలం వాయిదా

రాజాం సిటీ: మున్సిపాలిటీ పరిధిలోని మార్కెట్‌లో ఆశీల వసూళ్లకు సంబంధించి, మున్సిపల్ కమిషనర్ జె.రామఅప్పలనాయుడు ఆధ్వర్యంలో శనివారం జరిగిన ఆశీల వేలంపాట ఆరోసారి వాయిదా పడింది. పాటదారులు ఎవరూ వేలంలో పాల్గొనకపోవడంతో మరోసారి వాయిదా వేశారు. సర్కారు వారి పాట ఏడాదికి గాను రూ.34.50 లక్షలు కాగా దీనికి 18 శాతం జీఎస్టీ కలిపి రూ.41 లక్షల వరకు అవుతుంది. ఇంత మొత్తంలో అయితే వేలం పాడలేమని గతంలో నిర్వహించిన వేలంలో పాటదారులు అధికారులకు తేల్చి చెప్పేశారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న మొత్తంలో నుంచి తగ్గించే అవకాశం లేదని మున్సిపల్ కమిషనర్ కూడా పాటదారులకు వివరించడం తెలిసిందే. కార్యక్రమంలో మున్సిపల్ కార్యాలయ మేనేజర్ నాగరాజు, ఆర్ఐ చక్రవర్తి, తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతాయుతంగా పనిచేయాలి

రేగిడి: బాధ్యతాయుతంగా పనిచేయాలని సచివాలయ సిబ్బందికి ఎంపీడీవో జె.శ్యామలా కుమారి సూచించారు. మండలంలోని ఉంగరాడ, అంబఖండి, సోమరాజుపేట గ్రామ సచివాలయాలను శనివారం సందర్శించిన ఆమె అక్కడి రికార్డులు పరిశీలించిన అనంతరం సిబ్బందితో కాసేపు మాట్లాడారు. ప్రతిఒక్కరూ చిత్తశుద్ధి, నిబద్ధతతో పనిచేసి, ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురావాలన్నారు. సమయపాలన పాటించాలని, విధి నిర్వహణలో నిర్లక్ష్యం చేయొద్దన్నారు. ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు.

శ్మశానవాటికల రోడ్ల పునరుద్ధరణ

రాజాం: మున్సిపాలిటీ పరిధిలోని పలుచోట్ల ఉన్న శ్మశానవాటికల రోడ్లు పునరుద్ధరిస్తున్నామని మున్సిపల్ కమిషనర్ జె.రామఅప్పలనాయుడు తెలిపారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఇంజినీరింగ్ అధికారులతో సమావేశమైన ప్రతీ శ్మశానవాటిక రోడ్డు పరిశీలించాలని, రోడ్డు చదును చేయడంతో పాటు రోడ్డుకు ఇరువైపులా ఉన్న జంగిల్స్ తొలగించాలని ఆదేశించారు. అవసరమైన చోట్ల ఆక్రమణలు తొలగించి, రోడ్డు సౌకర్యం కల్పించాలన్నారు. వారం రోజుల్లో ఈ పనులు పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ పి.వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనుల పరిశీలన

రేగిడి: మండలంలోని కొమిర, లక్ష్మీపురం, ఆడవరం గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఏపీవో ఎస్.హరనాథ్ శనివారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రెండు పూటలా కొలతల ప్రకారం పనులు చేస్తే రోజుకు రూ.272 వేతనం లభిస్తుందన్నారు.

రుచి, శుచి ఉండాలి

రేగిడి: జగనన్న గోరుముద్ద పథకం కింద ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం వంటకాలు రుచి, శుచి కలిగి ఉండాలని వంట నిర్వాహకులకు ఎంఈవో ఎం.వి.ప్రసాదరావు సూచించారు. స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలను శనివారం సందర్శించిన ఆయన అక్కడి విద్యార్థులకు వడ్డిస్తున్న మధ్యాహ్న భోజనం వంటకాలను పరిశీలించారు. ప్రతిరోజూ మెనూ ప్రకారం వంటకాలు చేసి, విద్యార్థులకు పెట్టాలని తెలిపారు. రోజూ విద్యార్థుల తల్లిదండ్రుల్లో ఎవరో ఒకరితో ఇక్కడ భోజనం చేయించి, వంటకాలపై వారి అభిప్రాయం తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం


చిన్నారుల బరువును పరిశీలిస్తున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సన్యాసమ్మ

రాజాం సిటీ: పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఐసీడీఎస్ రాజాం సెక్టార్ సూపర్‌వైజర్ సీహెచ్ సన్యాసమ్మ అన్నారు. శనివారం స్థానిక మల్లిఖార్జునకాలనీ అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆమె సందర్శించి, ప్రభుత్వం అందిస్తున్న బాలామృతం, వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లు, పౌష్టికాహారంను సక్రమంగా లబ్ధిదారులకు అందించాలని తెలిపారు. రికార్డుల ఆధారంగా గర్భిణులు, చిన్నారుల బరువు, ఆరోగ్యం పరిశీలించి, ఆరోగ్యంగా ఉండేందుకు పలు సూచనలు, సలహాలు చేశారు.

నేడు పల్స్ పోలియో


రాజాం: బొద్దాంలో అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యారోగ్య సిబ్బంది


వంగర: ఇంటింటికీ వెళ్లి, పల్స్ పోలియో కార్యక్రమంపై అవగాహన కల్పిస్తున్న ఆరోగ్య సిబ్బంది

రేగిడి: మండలంలోని అంబాడ, రేగిడి, పోరాం, ఏవీపురం గ్రామాల్లో పల్స్ పోలియో కార్యక్రమంపై శనివారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఏవీపురంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ దార అప్పలనరసమ్మ, సర్పంచ్ చుక్క వెంకటినాయుడు పాల్గొని, ఆదివారం జరిగే పల్స్ పోలియో కార్యక్రమంలో ఐదేళ్ల వయసు లోపు చిన్నారులందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయాలని తెలిపారు.

రాజాం: మండలంలోని బొద్దాం పీహెచ్‌సీ సిబ్బందితో పీహెచ్‌సీ వైద్యాధికారి నరేంద్ర శనివారం సమావేశమై, పల్స్ పోలియో కార్యక్రమ నిర్వహణపై దిశానిర్దేశం చేశారు. పీహెచ్‌సీ పరిధిలోని 3,710 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయనున్నామన్నారు. అనంతరం గ్రామంలో అవగాహన ర్యాలీ చేపట్టి, ఐదేళ్లలోపు చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయించాలని తెలిపారు. కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

బొబ్బిలి: మండలంలోని అన్ని గ్రామాల్లో పల్స్ పోలియో కార్యక్రమంపై అవగాహన కల్పిస్తూ ర్యాలీలు చేపట్టారు. కార్యక్రమంలో ఎంపీడీవో పి.రవికుమార్, వైద్యులు గుల్ల సంతోషకుమారి, రెడ్డి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. సీహెచ్‌సీ, యూహెచ్‌సీల పరిధిలోని 5,261 మంది చిన్నారులకు ఈ నెల 3వ తేదీ నుంచి మూడు రోజుల పాటు పోలియో చుక్కలు వేస్తున్నట్లు తెలిపారు. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలియో చుక్కలు వేసే కేంద్రాలు పనిచేస్తాయన్నారు.

వంగర: మండల కేంద్రంలో పల్స్ పోలియో కార్యక్రమంపై శనివారం అవగాహన కల్పించారు. అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి ఐదేళ్ల వయసు చిన్నారులంతా పోలియో చుక్కలు వేసుకునేలా చూడాలని సిబ్బంది తెలిపారు.